53. 15-05-2022 : మల్లాది సుబ్బమ్మ 8 వ వర్ధంతి సభ హ్యూమనిస్ట్ సెంటర్ లో జరిగినది. హైకోర్ట్ జడ్జి జస్టిస్ రాధారాణి గారు ముఖ్య అతిథి. మా. వి. వే. జిల్లా, రాష్ట్ర, కేంద్రకమిటీల నుండి పలువు నాయకులు పాల్గొన్నారు. గణితం లో శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగినది

54. 29-05-2022: విశాఖపట్నంలో జరిగిన మా. వి. వే. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 4 వ మహాసభలకు తెలంగాణ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. అనంత రామయ్య, రొం టాల బుచ్చయ్య లు,తుమ్మా భాస్కర్, బి. సాంబశివరావు, వారిజ, టి. నాగేశ్వర రావు, ఎం . ఎస్. గుప్తా,బి. జార్జి , ఈశ్వర్ లింగం హాజరయ్యారు

## నవతరం పెళ్లి వేదిక

55. 10-11-2019:అనంతపురం జిల్లా హిందూపురం లో మిత్ర-జ్యోత్స్నల ఆదర్శ వివాహాన్ని మా. వి. వే. అధ్యకుడు సామబశివ రావు జరిపించారు. హేతువాద మిత్రులు వెంకట సుబ్బయ్య, కదిరె కృష్ణ ,బి. రాధాకృష్ణ మూర్తి పాల్గొన్నారు

56. 31-01-2020:కుల నిర్మూలన సంఘం ఏర్పాటు చేసిన సంప్రదాయ వ్యతిరేక పెళ్లి ని ,హైదరాబాద్ లోని హయత్ నగర్ లో మా. వి. వే. కేంద్ర నాయకుడు సాంబశివ రావు జరిపించారు. వధువు సింధు , వరుడు ప్రభాకర రావు.

57. 09-02-2020: మా. వి. వే. తెలంగాణ రాష్ట్ర కోశాధికారి కావలి భీమయ్య కుమార్తె అఖిలకు, శ్రీకాంత్ తో జరిగిన నవతరం పెళ్లిని మా. వి. వే. కేంద్ర నాయకుడు సాంబశివ రావు జరిపించారు. మా. వి. వే నాయకులు తుమ్మా భాస్కర్,పి. అనంత రామయ్య,ఎస్. వేణుగోపాల్,బి. లీల, నాగలక్ష్మి,న్యాయమూర్తి కె సుదర్శన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీ నివాస్ పాల్గొన్నారు.

58. 20-02-2020: విజయవాడ లో డాక్టర్ శివ విజయ కుమార్,శ్రావణి ల ఆదర్శ పెళ్లి ని మా. వి. వే. కేంద్ర అధ్యకుడు సాంబశివ రావు జరిపించారు

59. 01-03-2020: వనపర్తి జిల్లా అమరచింత లో పెద్దల సమక్షంలో జరిగిన మేఘన- ఆండ్రూస్ ల ఆదర్శ వివాహాన్ని మా. వి. వే. కేంద్ర అధ్యకుడు సాంబశివ రావు జరిపించాడు. స్థానిక రాజకీయపార్టీల నాయకులంతా హాజరయ్యారు.

60. 03-10-2021: మా. వి. వే. గ్రేటర్ హైదరాబాద్ కమిటి సభ్యుడు బి. చెన్న కేశవులు -ప్రభావతీ ల ఆదర్శ వివాహం తుమ్మ భాస్కర్ గారి ఆధ్వర్యంలో జరిగినది. న్యాయమూర్తి డాక్టర్ రాధారాణి జరిపించారు. పలువురు మా. వి. వే. నేతలు హాజరయ్యారు

61. 14-02-2022: మా. వి. వే.విశాఖ జిల్లా నేత, రచయిత అయిన జె. నూకరాజు గారి కుమారుడు రాజా రవితేజ -శ్వేత ల నవతరం పెళ్లి ని బి.సాంబశివరావు నిర్వహించారు.

## మిత్రుల్ని కోల్పోయాం

ఈ రెండు, మూడేళ్ళ కాలంలో మా. వి. వే. నాయకులుగా, సభ్యులుగా,మిత్రులుగా,అభిమానులుగా ఉన్న కొందరు మరణించారు. వారిలో ఎక్కువ మంది కరోనా వైరస్ వ్యాప్తి వల్ల కనుమరుగైన వారే. వారందరినీ మరొకసారి స్మరించు కుంటూ,ఈ మహాసభల సందర్భంగా నివాళి సమర్పిస్తున్నాను.

1. 01-01-2020: ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన హేతువాది <u>చేబ్రోలు వేంకటేశ్వర రావు</u> గారిని కోల్పోయాం
2. 29-01-2020: మా. వి. వే. సభ్యుడు, విశాఖ పట్టణ వాసి అయిన <u>కె. సత్యనారాయణ</u> అనారోగ్యంతో మరణించారు
3. 31-01-2020: మానవ వికాస వేదిక తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యకుడు బి. జార్జి గారి భార్య <u>తులశమ్మగారు</u> అనారోగ్యంతో మరణించారు.
4. 29-04-2020: ఆంధ్రలో గొప్ప హేతువాదిగా పేరుపొందిన <u>గురిజాల సీతారామయ్యగారు</u> అనారోగ్యంతో మరణించారు. వీరు, తెలంగాణ హైకోర్టు ప్రస్తుత న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి గార్కి తండ్రి, మన సంస్థ శ్రేయోభిలాషి సి. ఎల్. ఎస్. గాంధీ గారికి మామ.